


# విభారి

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








ఎడిటర్ : ఆవుల విజయభాస్కర్ రెడ్డి ప్రచురణ:-నంద్యాల, కర్నూల్. విజయవాడ, హైదరాబాద్, సంపుటి-08 సంచిక-130 పేజీలు- 8 వేల -3

బుధవారం 11-11-2026


## రూ.86 వేల కోట్ల పెట్టుబడులపై రాష్ట్రం దృష్టి

- విశాఖలో నవంబర్ 12, 13 తేదీల్లో సీఐఐ సమ్మిట్
- సదస్సును ప్రారంభించనున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- హాజరుకానున్న విదేశీ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు
- కేంద్ర మంత్రులు, సీఈవోలతో సీఎం చంద్రబాబు భేటీలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న స్పేస్ స్టార్టప్‌లు



ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో విశాఖపట్నంలో జరగనున్న 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్--2026 కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకరోజు ముందుగానే విశాఖకు చేరుకుంటున్నారు. నవంబర్ 12, 13వ తేదీల్లో జరగనున్న




ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు ప్రారంభానికి ముందే అంతర్జాతీయ ప్రతినిధులు, వివిధ దేశాల మంత్రులు, పారిశ్రామిక దిగ్గజాలతో సీఎం వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. పెట్టుబడుల సమీకరణలో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, రాష్ట్రంలో ఉన్న అనుకూలతలు, పారిశ్రామిక విధానాలను అంతర్జాతీయ వేదికపై బలంగా వినిపించేందుకు ముఖ్యమంత్రి ముందస్తుగానే రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యమంత్రి తన షెడ్యూల్‌లో భాగంగా బుధవారం ఉదయం అమరావతిలో సింగపూర్ మంత్రి గాన్ సియో హువాంగ్‌తో సమావేశమవుతారు. అనంతరం నేరుగా విశాఖపట్నం చేరుకుని వరుస భేటీల్లో పాల్గొంటారు. ప్రపంచ మేధోసంపత్తి సంస్థ (డబ్ల్యూఐపీవో) డైరెక్టర్ జనరల్ డాక్టర్ డారెన్ టాంగ్, జపాన్ రాయబారి కీచి ఒనో, యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీలతో పాటు రెన్యూ పవర్ సంస్థ సీఈవో సుమంత్ సిన్హాతో సీఎం ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. బుధవారం సాయంత్రం పలు బహుళజాతి సంస్థల సీఈవోలతో భేటీ అయ్యాక, అంతర్జాతీయ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక స్వాగత విందులో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

మిగతా 2లో

## క్లింటన్ తీరుపై సోనియా సంచలన వ్యాఖ్యలు

- ఆత్మకథలో సోనియా గాంధీ సంచలన వివరాలు
- 2000వ సంవత్సరంలో భారత పర్యటనకు వచ్చిన బిల్ క్లింటన్
- అధికారిక విందు ఏర్పాటు చేసిన అప్పటి ప్రధాని వాజ్ పేయి
- తన ఆత్మకథలో క్లింటన్ తీరును వివరించిన సోనియా




కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) చైర్‌పర్సన్ సోనియా గాంధీ తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'లో కుటుంబ, వ్యక్తిగత, అంతర్జాతీయ అంశాలపై ఎన్నో కీలక విషయాలను పంచుకున్నారు. 2000 సంవత్సరంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనకు సంబంధించిన పలు ఆసక్తికర జ్ఞాపకాలను కూడా సోనియా గాంధీ పుస్తకంలో ప్రస్తావించారు. అప్పట్లో ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏర్పాటు చేసిన అధికారిక విందులో క్లింటన్ ప్రవర్తనను ఆమె గమనించిన తీరును వివరించారు.

మిగతాది 2లో

## నక్సల్ రహిత భారత్ తర్వాత ఇదే మన ప్రధాన లక్ష్యం

- 2028 డిసెంబర్ 31 నాటికి డ్రగ్స్ రహిత గుజరాత్ లక్ష్యమన్న అమిత్ షా
- దేశవ్యాప్తంగా 2029 నాటికి డ్రగ్ ఫ్రీ ఇండియా సాధన
- డ్రగ్స్ సమాచారం కోసం డిసెంబర్ 1 నుంచి హెల్ప్‌లైన్ 1033
- అహ్మదాబాద్‌లో రూ.1,400 కోట్ల పనులను ప్రారంభించిన అమిత్ షా
- మాదకద్రవ్యాల నిరోధానికి ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి



2028 డిసెంబర్ 31 నాటికి గుజరాత్‌ను పూర్తిగా మాదకద్రవ్యాల రహిత (డ్రగ్ ఫ్రీ) రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 'డ్రగ్ ఫ్రీ ఇండియా' సాధనకు 2029

2

## కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా సాధించాలి

- సుప్రీంకోర్టులో సమర్థంగా వాదనలు వినిపించాలి
- ఏపీతో వివాదాలపై ఆధారాలు సమర్పించాలి
- డిండి, అచ్చంపేట ఎత్తిపోతల పనులు వేగవంతం చేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 10: కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించేందుకు సుప్రీంకోర్టులో సమర్థంగా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి

2

## తుఫాన్ నష్టాల నమోదును వేగవంతం చేయాలి

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులి
- ఆర్నాబ్, మురసు తుఫానులతో 4,61,194 హెక్టార్లలో వ్యవసాయ పంటలకు నష్టం
- 29,960 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం..
- వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, నవంబర్ 10:లి రాష్ట్రంలో ఇటీవల సంభవించిన ఆర్నాబ్, మురసు తుఫానుల కారణంగా వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఉదయం ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో 15 జిల్లాల్లో 10,90,933 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను 3,27,843 హెక్టార్లలో (30.05%) పంటనష్టం నమోదైందని, 5,23,136 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు వివరించారు.

మిగతాది 2లో



2

కేసు కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో

## జగన్ పిటిషన్

పులివెందుల కేసును క్వాష్ చేయాలంటూ ఏపీ హైకోర్టులో జగన్ పిటిషన్

స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ రోజున ధర్నా చేసినందుకు నమోదైన కేసు

జగన్, అవినాశ్ రెడ్డి సహా సుమారు 70 మందిపై కోడ్ ఉల్లంఘన ఆరోపణలు

వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు.

## ఓయూ వీసీ

### ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు: కవిత

- ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగుల మహాధర్నా
- సిబ్బంది ఆందోళనకు మద్దతు తెలిపిన కవిత
- వర్సిటీకి ఇస్తానన్న రూ.1,000 కోట్ల నిధులు ఎక్కడంటూ ప్రభుత్వాన్ని నిలదీసిన వైనం



హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ భవనం ఎదుట నాన్‌టీచింగ్ ఉద్యోగులు చేపట్టిన మహాధర్నాకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం మద్దతు తెలిపారు. కాంట్రాక్ట్ సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన ఈ ఆందోళనలో ఆమె స్వయంగా పాల్గొన్నారు.

మిగతాది 2లో

## భారత్--ఉక్రెయిన్ సంబంధాల బలోపేతంపై చర్చ

- మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందన్న బీజేపీ
- గత 12 ఏళ్లలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడి
- విదేశాంగ అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలన్న కాంగ్రెస్
- శాంతియుత పరిష్కారానికి సహకరిస్తామని మోదీ హామీ



ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు, ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు అందరి దృష్టి భారత్‌పైనే ఉంటోందని బీజేపీ పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందని తెలిపింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో మోదీ ఫోన్‌లో మాట్లాడిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. గత 12 ఏళ్లలో భారత ప్రతిష్ఠను మోదీ పెంచారని అన్నారు. ప్రపంచంలో ఏ సంక్షోభం తలెత్తినా, రెండు దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు

మిగతాది 2లో

## ఏపీపీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల..

- ఏపీలో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల
- గతంలో ప్రకటించిన 686 పోస్టులను 720కి పైగా పెంచిన ఏపీపీఎస్సీ
- డిసెంబర్ 11 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ
- 2027 ఫిబ్రవరి 21న గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ
- ఏదైనా డిగ్రీ అర్హతతో దరఖాస్తు చేసుకునే అవకాశం




మిగతాది 2లో

# తుఫాన్ నష్టాల నమోదును వేగవంతం చేయాలి

10,90,933 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను 3,27,843 హెక్టార్లలో (30.05%) పంటనష్టం నమోదైందని, 5,23,136 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు వివరించారు. 9,78,091 టన్నుల ఉత్పత్తి నష్టంతో రూ.2,392.84 కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని అంచనా వేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలో 99.19 శాతం సాగు విస్తీర్ణం దెబ్బతినగా, 94,808 మంది రైతులకు సంబంధించి రూ.348.88 కోట్ల ఆర్థిక నష్టం నమోదైందన్నారు, వాణ=ఖీ కింద రూ.815.57 కోట్లు, చీణ=ఖీ కింద రూ.714.96 కోట్లను అంచనా వేసినట్లు తెలిపారు. మురసు తుఫాను ప్రభావంతో 9 జిల్లాల్లో 5,62,445 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను 1,33,351 హెక్టార్లలో (23.71%) పంటలు దెబ్బతిన్నాయని, 1,86,269 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు వివరించారు. 3,38,302 టన్నుల ఉత్పత్తి నష్టంతో రూ.816.53 కోట్ల ఆర్థిక నష్టం నమోదైందని అంచనా వేసినట్లు తెలిపారు. వాణ=ఖీ కింద రూ.321.64 కోట్లు, చీణ=ఖీ కింద రూ.266.67 కోట్లను అంచనా వేసినట్లు తెలిపారు. ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో 15 జిల్లాల్లోని 215 మండలాలు, 1,310 గ్రామాల్లో 23,211.48 హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతినగా, 58,990 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు వివరించారు. ఇప్పటివరకు 58,630 మంది రైతులకు సంబంధించిన 23,035.08 హెక్టార్లలో (99.24%) ఎన్యూమరేషన్ పూర్తయిందని, రాష్ట్రస్థాయి నివేదిక ప్రకారం మరో 176.40 హెక్టార్లలో 360 మంది రైతుల నమోదు పెండింగ్‌లో ఉందని తెలిపారు. మొత్తం 15 జిల్లాల్లో 14 జిల్లాలు నూరు శాతం ఎన్యూమరేషన్ పూర్తిచేయగా, కృష్ణా జిల్లాలో 86.67 శాతం పూర్తయిందన్నారు. మురసు తుఫాను ప్రభావంతో 8 జిల్లాల్లోని 106 మండలాలు, 530 గ్రామాల్లో 6,748.52 హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతినగా, 12,586 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 3,392 మంది రైతులకు సంబంధించిన 2,211.73 హెక్టార్లలో (32.77%) మాత్రమే ఎన్యూమరేషన్ పూర్తయిందని, ఇంకా 4,536.79 హెక్టార్లలో 9,194 మంది రైతుల నమోదు పెండింగ్‌లో ఉందని వివరించారు. రెండు తుఫానుల వల్ల జరిగిన నష్టాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, ఇంకా నమోదు చేయాల్సిన పంటల విస్తీర్ణం, రైతుల సంఖ్యను జిల్లాలవారీగా గుర్తించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఎన్యూమరేషన్‌ను త్వరితగతిన పూర్తిచేసి, అర్హులైన ఒక్క రైతు కూడా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

# క్లింటన్ తీరుపై సోనియా సంచలన వ్యాఖ్యలు

వాజ్‌పేయి ఏర్పాటు చేసిన అధికారిక విందులో క్లింటన్ ప్రవర్తనను ఆమె గమనించిన తీరును వివరించారు. అప్పటికే మోనికా లెవిన్స్కీ వివాదం సద్దుమణిగినప్పటికీ, 'పాత అలవాట్లు అంత త్వరగా పోవు' అన్నట్లుగా విందులో ఉన్న ఆకర్షణీయమైన మహిళలను క్లింటన్ చాటుగా గమనిస్తూ ఉండటాన్ని తాను చూశానని ఆమె రాశారు. అలాగే కశ్మీర్ అంశాన్ని క్లింటన్ ఒక ప్రమాదకరమైన 'న్యూక్లియర్ ఫ్లాష్‌పాయింట్'గా అభివర్ణించారని తెలిపారు.

వీరితో పాటు 2008లో ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ భారత్ పర్యటన, ఆ తర్వాత ఆయన కార్లా బ్రూనీతో కలిసి వచ్చిన సందర్భాలను, బ్రిటన్ ప్రిన్సెస్ డయానాతో తనకు గల పరిచయాన్ని కూడా సోనియా ఈ పుస్తకంలో విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా 1992లో భారత్ వచ్చినప్పుడు డయానాలోని విషాదం, తన తల్లితో డయానా ఇటాలియన్‌లో మాట్లాడిన తీరు, లండన్‌లోని ఓ హెయిర్ డ్రెస్సర్ వద్ద డయానాను అనుకోకుండా కలిసినప్పుడు జరిగిన చిన్నపాటి సంభాషణలను సోనియా గాంధీ తన ఆత్మకథలో నెమరువేసుకున్నారు. ముఖ్యంగా తన తోడికోడలు, ప్రస్తుత బీజేపీ నాయకురాలు మేనకా గాంధీతో ఉన్న సంబంధాలు, కాలక్రమంలో అవి ఎలా క్షీణించాయనే విషయాన్ని ఆమె వివరంగా ప్రస్తావించారు.

1973 చివరి నాటికి సంజయ్ గాంధీ ద్వారా మేనక కుటుంబానికి పరిచయమయ్యారని, అప్పట్లో ఆమె ఎంతో ఉత్సాహవంతురాలైన చురుకైన అమ్మాయి అని సోనియా పేర్కొన్నారు. ఏడాది తిరిగేసరికి 18 ఏళ్ల వయసులో మేనక, సంజయ్ వివాహం జరిగిందని, తొలినాళ్లలో మేనక రాక ఇంట్లో ఎంతో ఆహ్లాదకరమైన మార్పు తెచ్చిందని గుర్తుచేసుకున్నారు. ప్రియాంకా గాంధీ తరచూ తన పిన్ని గదికి వెళ్లి ఆమె చెప్పే కథలను ఎంతో ఆసక్తిగా వినేవారని తెలిపారు.

అయితే క్రమంగా ఇంట్లోని పరిస్థితులు మారడం ప్రారంభించాయని సోనియా వివరించారు. ఇంట్లోని సిబ్బంది తనను 'బహురాణి' అని, మేనకను 'ఛోటీ బహు' అని పిలిచేవారని, అత్తగారు ఇందిరా గాంధీ ఇద్దరినీ సమానంగా చూసినప్పటికీ, మేనక ఆ సంబోధనలను తనను కించపరిచేలా ఉన్నట్లు భావించేవారని తెలిపారు. సంజయ్, మేనకల మధ్య మనస్పర్థలు క్రమంగా తీవ్రస్థాయికి చేరి, నాలుగు గోడల దాటి బయటకు వచ్చేవని రాశారు. కోపం వచ్చినప్పుడు మేనక ఇందిరా గాంధీ సమక్షంలోనే ఇంట్లో మాట్లాడకూడని అసభ్య పదజాలాన్ని ఉపయోగించేవారని, అది తమకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించేదని పేర్కొన్నారు.

1977 ఎమర్జెన్సీ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇందిరా గాంధీ, సంజయ్ గాంధీ ఓటమి పాలైన నేపథ్యంలో మేనక ప్రభావం వల్ల రాజీవ్, సంజయ్ సోదరుల మధ్య దూరం పెరిగిందని సోనియా వివరించారు. సంజయ్ మొండితనం, తొందరపాటు నిర్ణయాలే ఆ ఘోర పరాజయానికి కారణమని రాజీవ్ ఆగ్రహం వ్యక్తం చేయగా, మేనక జోక్యం చేసుకోవడంతో కుటుంబంలో విభేదాలు మరింత పెరిగాయన్నారు.

1980 జూన్ 23న విమాన ప్రమాదంలో సంజయ్ గాంధీ మరణించిన తర్వాత పరిస్థితులు మరింత విషమించాయి. కేవలం 23 ఏళ్ల వయసు ఉన్న మేనకకు అప్పుడే క్రియాశీల రాజకీయ బాధ్యతలు అప్పగించడం తొందరపాటు అవుతుందని, పైగా మూడు నెలల పసికందు ఉన్నందున ఓపిక పట్టాలని ఇందిరా గాంధీ భావించారు. కానీ 1981 మార్చిలో ఆరెస్సెస్, రాజకీయ ప్రత్యర్థులకు చెందిన వసుంధర రాజే ఇంట్లో వరుణ్ గాంధీ మొదటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం వివాదానికి దారితీసింది. ఆ తర్వాత ఇందిరా గాంధీ లండన్ పర్యటనలో ఉండగానే మేనక తన సామాన్లు సర్దుకుని, ఇందిరపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారని సోనియా పేర్కొన్నారు.

**తొలి బిడ్డ మరణం.. గుండె పగిలిన విషాదం**

తోడికోడలితో విభేదాల అంశాన్ని ప్రస్తావించిన అనంతరం, తన వైవాహిక జీవితంలో ఎదురైన అత్యంత తీవ్రమైన వ్యక్తిగత విషాదాన్ని సోనియా గాంధీ గుర్తుచేసుకున్నారు. రాహుల్ గాంధీ పుట్టడానికి ఏడాది ముందు, అంటే 1969 జనవరి 18న నెలలు నిండకుండానే తమకు తొలి సంతానంగా పండంటి మగబిడ్డ జన్మించాడని తెలిపారు. నల్లటి జుట్టు, సన్నటి వేళ్లతో ఎంతో అందంగా కనిపించిన ఆ బిడ్డను చూసి తాము ఎంతగానో మురిసిపోయామని, అయితే ఆ ఆనందం కొన్ని గంటలకే ఆవిరైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంక్యుబేటర్‌లో ఉన్న ఆ చిన్నారి హఠాత్తుగా కన్నుమూశాడన్న వార్త తమను తీవ్ర దిగ్భ్రాంతికి, శోకసంద్రానికి గురిచేసిందని పేర్కొన్నారు. ఆ వార్త వినగానే తాను, రాజీవ్ గాంధీ తట్టుకోలేక కన్నీరుమున్నీరయ్యామని, అప్పటికే ప్రధానిగా అధికారిక పర్యటనల్లో ఉన్న ఇందిరా గాంధీ వెంటనే పర్యటనలను రద్దు చేసుకుని ఆసుపత్రికి చేరుకున్నారని తెలిపారు. కళ్లు వాచిపోయి, ఎర్రబడిన స్థితిలో ఇందిర తమను హత్తుకుని ఓదార్చారని రాశారు. ఆ సమయంలో సంప్రదాయం ప్రకారం బిడ్డ భౌతికకాయాన్ని నదిలో కలపడానికి తాను అంగీకరించలేదని, దీంతో దక్షిణ ఢిల్లీలోని మెహ్రౌలీలో ఉన్న ఫిరోజ్ గాంధీ వ్యవసాయ క్షేత్రంలో బొగన్‌విల్లా పూల చెట్టు కింద ఖననం చేశామని వెల్లడించారు. చాలా కాలం పాటు తాము అక్కడికి వెళ్లిన ప్రతిసారీ ఆ చెట్టు వద్ద ఒక పువ్వును ఉంచి నివాళులర్పించేవారమని ఆమె గుర్తుచేసుకున్నారు.

# ఏపీపీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల..

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (APPSC) గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన సమగ్ర నోటిఫికేషన్‌ను అధికారికంగా విడుదల చేసింది. రాష్ట్రంలో ఉద్యోగార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ నోటిఫికేషన్‌లో ఖాళీల సంఖ్య పెరగడం విశేషం. గతంలో వెలువడిన సంక్షిప్త ప్రకటనలో 686 పోస్టులను పేర్కొనగా, తాజా నివేదికల ప్రకారం ఈ ఖాళీల సంఖ్య 720కి చేరింది. వీటిలో 471 ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 249 నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి.

ఈ నోటిఫికేషన్‌లో కీలకమైన పలు కీలక శాఖల్లోని ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. వీటిలో ప్రధానంగా 203 డిప్యూటీ తహసీల్దార్ పోస్టులు, 176 డిప్యూటీ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఎంపీడీఓ) పోస్టులు ఉన్నాయి. అలాగే 91 సీనియర్ అకౌంటెంట్, 80 అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఎస్‌ఓ) పోస్టులతో పాటు జూనియర్ అకౌంటెంట్, జీఎస్టీ ఆఫీసర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి ఇతర ముఖ్యమైన పోస్టులు కూడా ఉన్నాయి.

విద్యార్హతలు మరియు ఎంపిక విధానం:

గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా బ్యాచిలర్స్ డిగ్రీ (గ్రాడ్యుయేషన్) పూర్తి చేసిన అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అయితే కొన్ని నిర్దిష్ట పోస్టులకు ప్రత్యేక విద్యార్హతలు లేదా నిబంధనలు వర్తిస్తాయి. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా తొలుత స్క్రీనింగ్ టెస్ట్ (ప్రిలిమ్స్) నిర్వహిస్తారు. అందులో అర్హత సాధించిన వారికి మెయిన్స్ పరీక్ష ఉంటుంది. ఆ తర్వాత పోస్టుల స్వభావాన్ని బట్టి కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ), చివరగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా తుది ఎంపిక పూర్తి చేస్తారు. ముఖ్యమైన తేదీలు: ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీగా 2026 డిసెంబర్ 11 రాత్రి 11:59 గంటల వరకు గడువు నిర్ణయించారు. అనంతరం అభ్యర్థులకు స్క్రీనింగ్ టెస్ట్‌ను 2027 ఫిబ్రవరి 21న ఆఫ్‌లైన్ (OMR) పద్ధతిలో నిర్వహించనున్నట్లు సమాచారం. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. పోస్టుల వారీగా ఖాళీల వివరాలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, పే-స్కేల్స్, పరీక్షా సిలబస్ మరియు ఇతర పూర్తి మార్గదర్శకాల కోసం ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ (psc.ap.gov.in) లోని సమగ్ర నోటిఫికేషన్‌ను పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా సాధించాలి

ఈ నెల 18వ తేదీ తర్వాత సుప్రీంకోర్టులో కేసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



**డిండి, అచ్చంపేట పనులు వేగవంతం చేయాలి**

డిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాల పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఇంజినీర్లను ఆదేశించారు. ఇప్పటికే నిర్ణయించిన ప్రకారం ఏదుల నుంచి డిండి, అచ్చంపేట పథకాలకు నీటిని అందించాలని స్పష్టం చేశారు.



విచారణకు రానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి న్యాయ నిపుణులతో చర్చించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, నీటిపారుదల సలహాదారు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ రెండు పథకాలకు అవసరమైన 0.6 టీఎంసీల నీటిని నార్లపూర్ నుంచి ఏదుల వరకు తరలించేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. ఎక్కడ సొరంగం, ఎక్కడ కాలువ అవసరమో గుర్తించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని, దానికి అనుగుణంగా పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

**కాళేశ్వరం అదనపు టీఎంసీపై తొందర వద్దు**

కాళేశ్వరం అదనపు టీఎంసీ పనుల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

ప్రస్తుతం ఉన్న రెండు టీఎంసీల నీటినే తరలించలేని పరిస్థితి ఉన్నందున అదనపు టీఎంసీ పనుల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ముందుగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలించి, ఆ తర్వాత భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు.

**అన్ని అనుమతులు పొందాలి**

కేంద్ర జల సంఘం నుంచి అవసరమైన అన్ని అనుమతులు పొందడంతో పాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. న్యాయపరమైన అంశాలు, అనుమతులు, భూసేకరణ తదితర అంశాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.

## భారత్--ఉక్రెయిన్ సంబంధాల బలోపేతంపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

గత 12 ఏళ్లలో భారత ప్రతిష్ఠను మోదీ పెంచారని అన్నారు. ప్రపంచంలో ఏ సంక్షోభం తలెత్తినా, రెండు దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు ఏర్పడినా అంతర్జాతీయ సమాజం భారత్ వైపు చూస్తోందని చెప్పారు. జెలెన్‌స్కీతో తాజా సంభాషణ దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ భిన్నంగా స్పందించారు. అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ ఉన్న స్థానం దృష్ట్యా ఇలాంటి అంశాలపై చాలా జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. జెలెన్‌స్కీతో సోమవారం ఫోన్‌లో మాట్లాడిన వివరాలను మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారత్-ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం, మానవతా సమస్యలు, శాంతి ప్రయత్నాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. యుద్ధానికి శాంతియుత పరిష్కారం లభించేలా భారత్ అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. మరోవైపు, అబుదాబిలో జరగనున్న శాంతి చర్చలకు ముందు తాజా పరిణామాలను మోదీకి వివరించినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. చర్చల కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని చెప్పారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు రష్యా కూడా ముందుకు రావాలని కోరారు. యుద్ధాన్ని కొనసాగించడం కంటే ముగించడమే ముఖ్యమని మోదీ గతంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెప్పారని గుర్తుచేశారు.

## ఓయూ వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు: కవిత

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించిన కవిత... రాష్ట్ర ప్రభుత్వంపై, విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ)పై తీవ్ర విమర్శలు గుప్పించారు. విశ్వవిద్యాలయ పరిపాలన తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ... ఉద్యోగులను ఓయూ వీసీ పట్టించుకోవడం లేదని, ఆయన ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దాదాపు ఏడాదిన్నర కాలంగా ఉద్యోగులు నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని కవిత అన్నారు. సుమారు 35 ఏళ్లుగా ఉద్యోగులు వివిధ ప్రభుత్వాల హయాంలో దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. నాన్‌టీచింగ్ సిబ్బంది పోరాటానికి పర్మినెంట్ ఉద్యోగులు కూడా మద్దతు తెలపడాన్ని ఆమె ప్రశంసించారు. విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న రాష్ట్ర గవర్నర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని, నాన్‌టీచింగ్ సిబ్బంది న్యాయమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తానన్న రూ.వెయ్యి కోట్లు ఎక్కడ? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని తప్పుబట్టారు.

## నక్సల్ రహిత భారత్ తర్వాత ఇదే మన ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 'డ్రగ్ ఫ్రీ ఇండియా' సాధనకు 2029 డిసెంబర్ 31ని గడువుగా నిర్ణయించామని, అయితే ప్రధాని నరేంద్ర మోదీ, తానూ గుజరాత్‌కు చెందిన వారం కావడంతో రాష్ట్రం ఏడాది ముందే ఈ లక్ష్యాన్ని అందుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అహ్మదాబాద్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో సుమారు రూ.1,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులను అమిత్ షా ప్రారంభించారు. వీటిలో ఇస్కాన్-ననంద్ ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు పలు గృహ నిర్మాణ ప్రాజెక్టులు ఉన్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చిన తర్వాత తదుపరి ప్రధాన లక్ష్యం డ్రగ్స్ రహిత భారత్‌ను నిర్మించడమేనని అన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణ కోసం డిసెంబర్ 1 నుంచి '1033' టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగంపై ఈ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని, వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణమే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చే నిధులు ఉగ్రవాద కార్యకలాపాలకు చేరుతున్నాయని హెచ్చరించారు. డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అమిత్ షా పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనను ఉపాధ్యాయులు నిశితంగా గమనించాలని సూచించారు. బాధితులకు చికిత్స అందించేందుకు డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, వారి వివరాలు కూడా బయటకు రానివ్వమని ఆయన స్పష్టం చేశారు.

## కేసు కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో జగన్ పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. పులివెందులలో తనపై నమోదైన క్రిమినల్ కేసును రద్దు చేయాలని (క్వాష్) కోరుతూ ఆయన న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ రోజున పులివెందుల మున్సిపల్ కార్యాలయం ఎదుట జగన్ నిరసన వ్యక్తం చేశారు. వైసీపీ పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి అనుమతించకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలతో ఆయన అక్కడ ధర్నా చేపట్టారు. అయితే, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమల్లో ఉన్న సమయంలో అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో జగన్‌తో పాటు కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, సుమారు 70 మందిపై నిబంధనల ఉల్లంఘన కింద అభియోగాలు మోపారు. రాజకీయ కారణాలతోనే ఈ కేసు నమోదు చేశారని, అందువల్ల దీనిని కొట్టివేయాలని జగన్ తన పిటిషన్‌లో కోరారు. మరోవైపు, వైసీపీకి చెందిన పలువురు ఎమ్మెల్సీలు కూడా హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కార్యాలయం వద్ద నిరసన తెలిపినందుకు గాను ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, మురుగుడు హనుమంతరావు, రుహుల్లాలపై సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తమపై పెట్టిన కేసును కూడా కొట్టివేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. జగన్ దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్సీల పిటిషన్లపై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టనుంది.

## రూ.86 వేల కోట్ల పెట్టుబడులపై రాష్ట్రం దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలో నవంబర్ 12వ తేదీ ఉదయం 10.30 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ 31వ భాగస్వామ్య సదస్సును అధికారికంగా ప్రారంభించనున్నారు. గతంలో నిర్వహించిన సదస్సులకు భిన్నంగా ఈసారి సదస్సు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఐదు ప్రాంతీయ సదస్సుల ద్వారా సుమారు రూ.86 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగా, ఈ ప్రధాన సమ్మిట్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు సింగపూర్, యూఏఈ, జపాన్, రష్యా, స్లోవేకియా, గ్వాటెమాల తదితర దేశాల మంత్రులు, రాయబారులు, దౌత్యవేత్తలు తరలివస్తున్నారు. రెండు రోజుల పాటు సాగే ఈ సదస్సులో కియా మోటార్స్, రెన్యూ, మాండెలెజ్ ఇండియా, సెయింట్ గోబెయిన్, నాల్కో, లెవిస్టా వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆటోమొబైల్, పునరుత్పాదక ఇంధనం, ఫుడ్ ప్రాసెసింగ్, నిర్మాణ రంగం, తయారీ, సాంకేతిక రంగాలలో పెట్టుబడులపై విస్తృత చర్చలు జరగనున్నాయి. ముఖ్యంగా అంతరిక్ష సాంకేతికత, తయారీ రంగాల్లో రాష్ట్రాన్ని ముందంజలో ఉంచేందుకు హాథోర్ రాకెట్స్, అగ్నికుల్, బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్, స్కైరూట్ వంటి ప్రముఖ భారతీయ స్పేస్ స్టార్టప్ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. జపాన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన అంతర్జాతీయ వ్యూహాత్మక విభాగం చైర్మన్‌తోనూ సీఎం చర్చలు జరపనున్నారు. సదస్సులో భాగంగా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు విశాఖ నోవోటెల్ వేదికగా 'విమెన్ అండ్ గ్రోత్ సమ్మిట్--2026' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీఎం హాజరై మహిళల ఆర్థిక సాధికారత, వ్యాపార రంగంలో మహిళలకు అందించే తోడ్పాటుపై మాట్లాడనున్నారు. మరోవైపు, సదస్సుకు విచ్చేస్తున్న కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్, చిరాగ్ పాశ్వాన్, ప్రహ్లాద్ జోషి, సర్బానంద సోనోవాల్‌లతో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశమవుతారు. రాష్ట్రంలో పారిశ్రామిక మౌలిక వసతుల విస్తరణకు కేంద్రం నుంచి అందాల్సిన సహకారం, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర ఉత్పత్తులకు కల్పించాల్సిన వెసులుబాట్లపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. ఈ విధంగా సదస్సు ప్రారంభానికి ముందే ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన ముందస్తు మంతనాలు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తెచ్చిపెడతాయన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

# ప్రభుత్వ దరఖాస్తులు, అధికారిక రికార్డుల్లో తండ్రి పేరు తప్పనిసరి

**● నిబంధనను తొలగించాలి చట్టపరంగా అవసరం లేని చోట తల్లి లేదా చట్టబద్ధ సంరక్షకుల పేరును ప్రత్యామ్నాయంగా అనుమతించాలి ● తండ్రి పేరు లేని కారణంగా ఏ చిన్నారికీ విద్య, సంక్షేమ పథకాలు, గుర్తింపు పత్రాలు, ఇతర సేవలు దూరం కాకూడదు ● పిల్లల హక్కులు, గౌరవం, సమానత్వం, వ్యక్తిగత గోప్యతకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ శాఖలు విధివిధానాలను రూపొందించాలి**

విభారె న్యూస్:- ప్రభుత్వ శాఖల దరఖాస్తులు, అధికారిక రికార్డులు, ధ్రువీకరణ పత్రాల్లో చట్టపరంగా తప్పనిసరి కాని సందర్భాల్లో తండ్రి పేరు నమోదు చేయాలనే నిబంధనను తొలగించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఆూ ూజూజ=) పిలుపునిచ్చింది. తండ్రి వివరాలు లేవనే కారణంతో ఏ చిన్నారికీ విద్య, గుర్తింపు పత్రాలు, ఉపకార వేతనాలు, సంక్షేమ పథకాలు, ఇతర అత్యవసర సేవలు అందకుండా చేయకూడదని స్పష్టం చేసింది.

విజయవాడ స్వర్ణ ప్యాలెస్ లో మంగళవారం చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సంయుక్తంగా నిర్వహించిన 'తండ్రి పేరు తప్పనిసరి నిబంధనను తొలగించడం' అనే అంశంపై ఒకరోజు రాష్ట్రస్థాయి కార్యశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆూ ూజూజ= చైర్మన్ శ్రీ వెటుకూరి ఏ.వి.ఎస్.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ... ప్రతి చిన్నారికి స్వతంత్ర హక్కులు, గౌరవం, గుర్తింపు ఉంటాయని, తల్లిదండ్రుల వైవాహిక స్థితి, కుటుంబ పరిస్థితులు, సామాజిక నేపథ్యం ఆధారంగా పిల్లల భవిష్యత్తు నిర్ణయించరాదని పేర్కొన్నారు. పిల్లల గౌరవం, సమానత్వం, వ్యక్తిగత గుర్తింపు, ప్రాథమిక హక్కులకు ప్రభుత్వ పరిపాలనా విధానాల్లో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల కన్వెన్షన్




(ఖచీజ=జ) లోని ఆర్టికల్స్ 2, 3, 7, 8, 12, 16, 28లను ప్రస్తావిస్తూ... వివక్షకు తావులేకుండా చూడటం, బాలల సంక్షేమానికి ప్రాధాన్యత, గుర్తింపు హక్కు, అభిప్రాయ వ్యక్తీకరణ, వ్యక్తిగత గోప్యత, విద్యా హక్కులను ఈ నిబంధనలు పరిరక్షిస్తున్నాయన్నారు.

ఒంటరి తల్లులు, అవివాహిత మహిళలు, వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, మానవ అక్రమ రవాణా, వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ బాధితులు, చట్టబద్ధ సంరక్షకుల వద్ద పెరుగుతున్న పిల్లలు ప్రభుత్వ దరఖాస్తుల్లో తండ్రి పేరు తప్పనిసరిగా నమోదు చేయాలనే నిబంధన కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చైర్మన్ పేర్కొన్నారు.

తండ్రి పేరు తప్పనిసరి చేయడం వల్ల జనన ధ్రువీకరణ పత్రాలు, పాఠశాలల్లో ప్రవేశాలు, ఉపకార వేతనాలు, గుర్తింపు పత్రాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడంలో అనవసరమైన అడ్డంకులు ఏర్పడుతున్నాయని తెలిపారు. కొన్ని సందర్భాల్లో తల్లులు తమ కుటుంబ పరిస్థితులను పదేపదే వెల్లడించాల్సి రావడం, అర్హత నిరూపించుకోవడానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం బాధాకరమన్నారు.

ప్రభుత్వ దరఖాస్తులు, రికార్డులు పిల్లలకు హక్కులు, సేవలు అందించే మార్గాలుగా ఉండాలే తప్ప, వారి అభివృద్ధికి అడ్డంకులుగా మారకూడదని స్పష్టం చేశారు.

కార్యశాలలో చేసిన ప్రధాన సూచనలు:

చట్టపరంగా తప్పనిసరి కాని చోట ప్రభుత్వ దరఖాస్తుల్లో తండ్రి పేరు నమోదు చేయడాన్ని తప్పనిసరి నిబంధనగా తొలగించాలి.

తండ్రి పేరుకు బదులుగా తల్లి పేరు లేదా చట్టబద్ధంగా గుర్తింపు పొందిన సంరక్షకుల వివరాలను ప్రత్యామ్నాయంగా అనుమతించాలి.

తండ్రి పేరు లేదనే కారణంతో ఏ చిన్నారికీ పాఠశాల ప్రవేశాలు, ఉపకార వేతనాలు, సంక్షేమ పథకాలు, ఇతర అత్యవసర సేవలను నిరాకరించకూడదు. ప్రభుత్వ దరఖాస్తు ఫారాలు, డేటాబేస్‌లు, ఆన్‌లైన్ పోర్టళ్లలో అవసరమైన మార్పులు చేపట్టాలి. జిల్లా, మండల, క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు, ఆదేశాలు జారీ చేయాలి.

తండ్రి పేరు నమోదు చేయలేదనే కారణంతో సేవలు నిరాకరించిన సందర్భాల్లో ఫిర్యాదులను పరిష్కరించేందుకు సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

క్షేత్రస్థాయి అధికారులకు ఈ అంశంపై విస్తృత అవగాహన కల్పించాలి.

పిల్లల కుటుంబ పరిస్థితుల గురించి పదేపదే ప్రశ్నించడం వల్ల వారిలో కలిగే మానసిక ఆందోళన, అవమాన భావన, సామాజిక వివక్షను నివారించాలని, వారి వ్యక్తిగత గోప్యతను కాపాడాలని చైర్మన్ సూచించారు.

శాఖల మధ్య సమన్వయంతో ప్రభుత్వ ఉత్తర్వులు తీసుకురావాలి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలు, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏ చిన్నారికీ విద్య, అవకాశాలు దూరం కాకుండా సమగ్ర ప్రభుత్వ ఉత్తర్వులు (+ూ) జారీ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కుటుంబ పరిస్థితులతో సంబంధం లేకుండా మహిళలు, పిల్లలందరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ఒకే విధమైన బాలల హిత పరిపాలనా విధానాన్ని అమలు చేయాల్సిన అవసరాన్ని కార్యశాల సందర్భంగా చర్చించారు. ఆయా శాఖలు నిర్దిష్టమైన సిఫార్సులను రూపొందించాలని, నోడల్ అధికారులను నియమించాలని, నిర్ణీత కాలపరిమితితో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని చైర్మన్ సూచించారు.

తండ్రి పేరు తప్పనిసరి నిబంధనను తొలగించడం అంటే తండ్రులను మినహాయించడం లేదా చట్టబద్ధమైన తల్లిదండ్రుల హక్కులు, బాధ్యతలను నిరాకరించడం కాదని కమిషన్ స్పష్టం చేసింది. వర్తించే చట్టాలకు అనుగుణంగా ప్రతి చిన్నారి గౌరవం, సమానత్వం, గుర్తింపు హక్కులను పరిరక్షించేందుకు చేపట్టే సమ్మిళిత పరిపాలనా సంస్కరణగా దీనిని అభివర్ణించింది.

ప్రభుత్వ పత్రంలో తండ్రి పేరు లేదనే కారణంతో ఏ చిన్నారి భవిష్యత్తుకూ ఆటంకం కలగకూడదు. తమ హక్కులను పొందేందుకు ముందు పిల్లలు తమ కుటుంబ పరిస్థితుల గురించి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉండకూడదు. సమానత్వం, గౌరవం, వ్యక్తిగత గోప్యత, బాలల శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలు సున్నితంగా వ్యవహరించాలి అని పేర్కొన్నారు.

చట్టపరంగా అనుమతించబడిన అన్ని సందర్భాల్లోనూ బాలల హిత డాక్యుమెంటేషన్ విధానాలను అమలు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు వర్తించేలా సమగ్ర ప్రభుత్వ ఉత్తర్వు (+ూ) లేదా పరిపాలనా సర్క్యులర్ జారీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఖచీజ=జ లో పొందుపరిచిన బాలల హక్కుల సూత్రాలను ఆచరణలోకి తీసుకురావడం, సమ్మిళిత, సున్నితమైన, బాలల హిత పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేయడం ఈ కార్యశాల ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తెలిపారు.

వర్క్ షాప్ లో కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (ణూూూ) కార్యదర్శి ఎం కె. విజయలక్ష్మి, విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ రామారావు, జువైనల్ వెల్ఫేర్ శాఖకు చెందిన పి. రమణారెడ్డి, డైరెక్టర్ ణూజీఔ, ఆంధ్రప్రదేశ్ వసంతబాల, ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, ణఔజణ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి శిరీష, పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ వి.ఎస్. సుబ్బారావు, ఏలూరు జఔజ చైర్‌పర్సన్ పి.వి. రావు, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హేమంత్ కుమార్, ఎజుూూ డైరెక్టర్ ఎన్.వి.ఎస్. రామ్మోహన్, ఆూ ూజూజ= సభ్యులు వి. గాంధీబాబు, చల్లా మధుసూదనరావు, శ్రీమతి పి. నాగమానస, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ప్రోగ్రామ్ మేనేజర్ జెనిఫర్ వై, వివిధ జిల్లాల జఔజ చైర్‌పర్సన్లు, కమిషన్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించాలి: డా. వి. జయలక్ష్మి

విభారె న్యూస్:- నంద్యాల, నవంబర్ 10: నేల




ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసార క్షీణతను అరికట్టడం, రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే 'ఖేత్ బచావో అభియాన్' ముఖ్య ఉద్దేశ్యమని ఆర్ఏఆర్ఎస్ నంద్యాల పరిశోధన సహ సంచాలకురాలు డా. వి. జయలక్ష్మి తెలిపారు.

కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన 'ఖేత్ బచావో' పొలం సంరక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. దేశవ్యాప్తంగా అక్టోబర్ 22 నుంచి నవంబర్ 30 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించడం, సేంద్రియ పదార్థాల వినియోగం పెంచడం, పంట మార్పిడి విధానాలు పాటించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. అగ్రికల్చరల్ కాలేజ్ మహానంది సహాయ డీన్ డా. శ్యామ్ రాజ్ నాయక్ మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలన్నారు. భూమి ఆహార భద్రతకు ప్రధాన ఆధారమని, భూసారాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమి, నీరు, విత్తనం, వాతావరణం వ్యవసాయానికి కీలకమన్నారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి, జీవ ఆధారిత వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. కార్యక్రమంలో 'ఖేత్ బచావో' పుస్తకాన్ని ఆవిష్కరించి, రైతులకు భూసార ఆరోగ్య పత్రాలను పంపిణీ చేశారు. అధికారులు, వ్యవసాయ సిబ్బంది, సమన్వయకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించకపోవడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన.

విభారె న్యూస్:- నవంబరు 10 నంద్యాల జిల్లా. రాష్ట్రవ్యాప్తంగా




ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలను కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేయడంతో పాటు వామపక్ష పార్టీల అభ్యర్థులను అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను భయాందోళనకు గురి చేయడమే కాకుండా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఎన్నికలు ప్రజాస్వామికంగా నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ నెల 11వ తేదీ ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సిపిఎం, సిపిఐ, వైఎస్ఆర్సిపి,కాంగ్రెస్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ, ఎస్ డి పిఐ పార్టీల ఆధ్వర్యంలో కలిసొచ్చేటువంటి మేధావులను ప్రజాస్వామ్య వాదులను కలుపుకొని నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద 11వ తేదీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన వామపక్ష,ప్రతిపక్ష పార్టీల సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ ,సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, వైఎస్ఆర్సిపి పార్లమెంట్ యువజన విభాగం అధ్యక్షులు సన్నాల సాయిరాం రెడ్డి, ఎస్ డి పి ఐ నియోజకవర్గ అధ్యక్షులు ఏజాస్, నంద్యాల మండల సిపిఎం కార్యదర్శి వెన్న బాల వెంకట్ వీరితోపాటు ప్రజాసంఘాల నాయకులు నరసింహ నాయక్, పి వెంకట లింగం, కే మహమ్మద్ గౌస్, నాగరాముడు, ధనుంజయుడు, ఎం ఆర్ నాయక్, చెరుకు కృష్ణ పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కమిషన్ స్థానిక ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతి లో ఎన్నికలను నిర్వహించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా పోలీసు బలగాలను అధికార యంత్రాన్ని పూర్తిగా పనిచేసేలాగున అప్రజా స్వామీకంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్,వైఎస్ఆర్సిపి ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను,అందరిని నామినేషన్ వేయకుండా దుర్మార్గంగా కర్కశంగా వ్యవహరించి పోలీసు బలగాలను ఉపయోగించి అభ్యర్థులందరినీ భయభ్రాంతులకు గురిచేసి ఏకపక్షంగా ఎన్నికలను ఉపయోగించుకుని అధికారం చేజెక్కించుకోవాలనుకోవడం చాలా దుర్మార్గమని రాబోయే కాలంలో మరింత పెద్ద ఎత్తున ఈ దుర్మార్గాన్ని కొనసాగించే అవకాశం ఉందని ,ఇప్పటికైనా ప్రజాస్వామ్యవాదులంతా ప్రతిఘటన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందులో భాగంగానే నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద రేపు ఉదయం 10 గంటలకు జరిగే నిరసన కార్యక్రమంలో మేధావులు, ప్రజాతంత్ర వాదులు, ప్రజలు కలిసొచ్చే పార్టీల నాయకులందరూ, కార్యకర్తలంతా పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

## నంద్యాల నుంచి తిరుపతి ట్రైన్ లో వెళ్ళు ప్రయాణికులకు ముఖ్య గమనిక



విభారె న్యూస్:-నవంబరు 10, నంద్యాల జిల్లా. నంద్యాల నుంచి తిరుపతి వైపు వెళ్ళు (నంద్యాల - రెంగుంట - నంద్యాల ) డెమో ప్యాసింజర్ ట్రైన్ 77211/12 ప్రస్తుతం నందలూరు వరకు మాత్రమే వెళ్తుంది . నందలూరు నుంచి నంద్యాల వరకు తిరిగి ప్రయాణిస్తుంది . తిరుపతి, రేణిగుంట వైపు వెళ్ళు ప్రయాణికులు గమనించగలరు . కారణం : ప్రస్తుతం రేణిగుంట రైల్వే స్టేషన్ లో ట్రాక్ అప్గ్రడేషన్ , ఝఅఝఅఝఅఎవ పనులు జరుగుతున్నాయి. కావున నవంబర్ 10 వ తేది నుంచి డిసెంబర్ నెల 27 వ తేదీ వరకు ఈ డెమో ట్రైన్ నంద్యాల నుంచి నందలూరు వరకు తిరుగు ప్రయాణం లో నందలూరు నుంచి నంద్యాల వరకు పాత టైమ్ టేబుల్ లో మాత్రమే ప్రయాణిస్తుంది. ఈ సమాచారం ను రైల్వే ఉన్నత అధికారులు తెలిపినారు. ప్రస్తుతం ఈ డెమో ట్రైన్ నంద్యాల లో ఉదయం 6:00 గంటలకు స్టార్ట్ అవుతుంది . నందలూరు కి ఉదయం 9:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణం లో నందలూరు లో మధ్యాహ్నం 3:15 కి స్టార్ట్ అయ్యి రాత్రి 8:30 గంటలకు నంద్యాల చేరుకుంటుంది.

## నంద్యాల మున్సిపల్ ఫలితాలు అసెంబ్లీ ఎన్నికలకు కొలమానం కావు



విభారె న్యూస్:- నంద్యాల, నవంబర్ 10: స్థానిక ఎన్నికల ఫలితాల ఆధారంగా రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరి గెలుపోటములనూ ఇప్పుడే అంచనా వేయలేమని సీపీఎం మాజీ జిల్లా సీనియర్ నాయకులు మస్తాన్‌వలి అన్నారు. నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ చైర్మన్ అభ్యర్థి విజయం సాధించినప్పటికీ, కౌన్సిలర్ స్థానాల్లో వైసీపీకి కొన్ని సీట్లు అధికంగా రావడం ఆసక్తికర పరిణామమన్నారు. వైసీపీ అధినేత జగన్ గతంలో ప్రకటించిన రాజకీయ సూత్రాలకు కట్టుబడి ఉండాలని మస్తాన్‌వలి సూచించారు. స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలు జరిగిన ప్రాంతాల్లో సంబంధిత నాయకులు భవిష్యత్‌లో ఎమ్మెల్యే టికెట్లు ఆశించకుండా కొత్తవారికి అవకాశం కల్పించాలని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏకగ్రీవాలపై వచ్చిన ఆరోపణలను కూడా రాజకీయ పార్టీలు గుర్తుంచుకోవాలని వ్యాఖ్యానించారు. నంద్యాల మున్సిపల్ ఎన్నికలు ఏకగ్రీవాలు లేకుండా ప్రశాంతంగా జరగడం ప్రజాస్వామ్యానికి సానుకూల పరిణామమన్నారు. ఎన్నికల్లో రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకుల మధ్య కొన్ని చోట్ల ఘర్షణలు, దొంగ ఓట్ల ఆరోపణలు వచ్చినప్పటికీ ప్రజలు ఎన్నికల ప్రక్రియను స్వాగతించారని తెలిపారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలు, సంక్షేమ పథకాల చేరవేతలో మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. వైసీపీ కూడా తన రాజకీయ లోపాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెండు పార్టీల్లో టికెట్లు రాక అసంతృప్తి చెందిన నాయకులు ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వడం కూడా ఫలితాలను ప్రభావితం చేసిందని విశ్లేషించారు. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాల పనితీరు, రాజకీయ పరిణామాలు, సామాజిక సమీకరణాలు కీలకంగా మారతాయని మస్తాన్‌వలి అన్నారు. నంద్యాల స్థానిక ఎన్నికల ఫలితాలను తుది రాజకీయ తీర్పుగా భావించరాదని, పార్టీలు తమ లోపాలను సరిదిద్దుకుని ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలేనని పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో అధికార దుర్వినియోగంపై ఆరోపణలు

## ప్రజాస్వామ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్

విభారె న్యూస్:- నవంబరు స్థానిక సంస్థల



ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, పోలీసుల జోక్యం, బెదిరింపులు, బలవంతపు ఏకగ్రీవాలపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయని కథనం పేర్కొంది. పుంగనూరు, మదనపల్లి, రాయచోటి, కడప, తిరుపతి, చిత్తూరు తదితర ప్రాంతాలతో పాటు నంద్యాల జిల్లాలోని డోన్, బనగానపల్లి, ఆత్మకూరు ప్రాంతాల్లోనూ ఎన్నికల ప్రక్రియలో అడ్డంకులు ఎదురైనట్లు ఆరోపించింది. నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, అభ్యర్థులను బెదిరించడం, నామినేషన్ పత్రాలను చింపివేయడం, బలవంతంగా ఉపసంహరింపజేయడం వంటి ఘటనలు జరిగాయని కథనం పేర్కొంది. అలాగే పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా 659 జడ్పీటీసీ స్థానాల్లో 77, 9,818 ఎంపీటీసీ స్థానాల్లో 2,051 స్థానాలు పోలింగ్‌కు ముందే ఏకగ్రీవమైనట్లు కథనం పేర్కొంది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లోనూ 755 వార్డులు, డివిజన్లు ఏకగ్రీవమైనట్లు తెలిపింది. అయితే ఏకగ్రీవం ప్రజల స్వచ్ఛంద నిర్ణయంతో జరిగిందా, ఒత్తిడి కారణంగానా అన్నదే ప్రధాన ప్రశ్నగా పేర్కొంది. ఎన్నికల వ్యవస్థ స్వతంత్రతను బలోపేతం చేయడం, నామినేషన్ హక్కుకు రక్షణ కల్పించడం, ఎన్నికల సమయంలో పోలీసులపై ఎన్నికల సంఘానికి పర్యవేక్షణాధికారం కల్పించడం, బలవంతపు ఏకగ్రీవాలపై చర్యలు తీసుకోవడం వంటి సంస్కరణలను కథనం ప్రతిపాదించింది. స్థానిక ఎన్నికల్లో చోటుచేసుకున్న పరిణామాలపై నవంబర్ 11న ప్రజాస్వామ్య పరిరక్షణ నిరసన దినం పాటించాలని, ఓటర్ల హక్కుల రక్షణకు ప్రజా చైతన్యం పెంచాలని కథనం పిలుపునిచ్చింది.

# హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ శ్రీ సత్యసాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా మీసాల రమణ నియామకం

అనంతపురం నవంబర్:10 విభారె న్యూస్:-



అనంతపురం జిల్లా కార్యాలయంలో హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఆధ్వర్యంలో ముఖ్యమైన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ స్టేట్ కన్వీనర్ మిధ్య నరసింహులు గారు, అనంతపురం జిల్లా ఉమెన్ ఫోర్స్ మహిళా ప్రెసిడెంట్ జి.ఎస్. రేశ్మా గారు, అనంతపురం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎస్. మొహమ్మద్ రఫీ గారు, అనంతపురం జిల్లా కన్వీనర్ కప్పల కృష్ణయ్య గారు, అనంతపురం జిల్లా ఉమెన్ ఫోర్స్ మహిళా వైస్ ప్రెసిడెంట్ షాహిన్ మేడం గారు సమక్షంలో శ్రీసత్యసాయి జిల్లా నుంచి మీసాల రమణ గారు హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్‌లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ నాయకత్వం మీసాల రమణ గారికి శ్రీ సత్యసాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగిస్తూ నియమించడం జరిగింది. ఈ నియామకం సందర్భంగా సంస్థ నాయకులు మీసాల రమణ గారికి అభినందనలు తెలియజేస్తూ, మానవ హక్కుల పరిరక్షణ, మహిళల భద్రత, బలహీన వర్గాలకు న్యాయం అందించడం, సమాజంలో సమానత్వం మరియు న్యాయం కోసం అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. కొత్త బాధ్యతలతో మీసాల రమణ గారు శ్రీ సత్యసాయి జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషించాలని ఆశిద్దాం. మీసాల రమణ గారికి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు.

జై హింద్

జై హ్యూమన్ రైట్స్

# చిట్‌ఫండ్ చట్టంలోని లోపాలను సవరించి, చందాదారుల హక్కులను పరిరక్షించేందుకు న్యాయశాఖ మంత్రికి హిందూ లాయర్స్ ఫోరం విజ్ఞప్తి

విభారె న్యూస్:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ



మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ గారిని హిందూ లాయర్స్ ఫోరం ప్రతినిధులు, శ్రీ కృష్ణ గారి నేతృత్వంలోని బృందం మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్రంలో అమలులో ఉన్న చిట్‌ఫండ్స్ చట్టం, 1982 (జష్ట్రఱ్ ఖీబఅఎం ూాష్, 1982) లోని నిబంధనల అమలులో తలెత్తుతున్న సమస్యలు, పరిపాలనా లోపాలు, చట్టపరమైన పరిమితులు మరియు వాటి కారణంగా సామాన్య ప్రజలు, చందాదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చిట్‌ఫండ్ సంస్థలతో చందాదారులకు తలెత్తుతున్న వివాదాల పరిష్కారంలో ప్రస్తుత చట్టం కల్పిస్తున్న అధికార పరిధి, వివాద పరిష్కార విధానం, రిజిస్ట్రార్‌కు అప్పగించిన న్యాయనిర్ణయాధికారాల వల్ల ఉత్పన్నమవుతున్న సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా, చందాదారులు తమ హక్కులను సమర్థవంతంగా పరిరక్షించుకోవడానికి, వివాదాలపై స్వతంత్ర న్యాయపరిశీలన పొందడానికి సివిల్ కోర్టుల పరిధి మరియు న్యాయపరమైన పరిష్కార మార్గాలు అందుబాటులో ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. అందువల్ల, చిట్‌ఫండ్స్ చట్టంలోని ప్రస్తుత నిబంధనలను సమగ్రంగా సమీక్షించి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న లోపాలను గుర్తించి, అవసరమైన చట్టసవరణలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా, చిట్‌ఫండ్ వివాదాల పరిష్కారంలో రిజిస్ట్రార్‌కు ఉన్న అధికార పరిధిని పునఃపరిశీలించి, అటువంటి వివాదాలను స్వతంత్ర న్యాయపరిశీలనకు వీలుగా సివిల్ కోర్టుల పరిధిలోకి తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, 2008 సంవత్సరానికి పూర్వం అమలులో ఉన్న చట్టపరమైన విధానం, అప్పటి వివాద పరిష్కార వ్యవస్థ మరియు చందాదారులకు అందుబాటులో ఉన్న న్యాయపరమైన పరిష్కార మార్గాలను పరిశీలించి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా తగిన మార్పులు తీసుకురావాలని కోరారు. చిట్‌ఫండ్ వ్యవస్థ అనేది మధ్యతరగతి, సామాన్య మరియు చిన్న వ్యాపార వర్గాల ప్రజల ఆర్థిక అవసరాలతో ముడిపడి ఉన్నందున, వారి కష్టార్జిత సొమ్ముకు భద్రత కల్పించడం, చిట్‌ఫండ్ సంస్థల బాధ్యతను నిర్ధారించడం, పారదర్శకమైన లావాదేవీలను ప్రోత్సహించడం, చందాదారుల ప్రయోజనాలను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని ప్రతినిధి బృందం స్పష్టం చేసింది. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చిట్‌ఫండ్స్ చట్టంలోని లోపాలను సవరించేందుకు, అవసరమైన చట్టపరమైన మరియు పరిపాలనా చర్యలు చేపట్టాలని గౌరవ న్యాయశాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ గారిని హిందూ లాయర్స్ ఫోరం ప్రతినిధులు కోరారు. ఈ విజ్ఞప్తిపై ప్రభుత్వం తగిన పరిశీలన జరిపి, చందాదారులకు న్యాయపరమైన రక్షణ, పారదర్శకత మరియు సత్వర న్యాయం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతినిధి బృందం హిందూ లాయర్స్ ఫోరం శ్రీ కృష్ణ గారు

# ప్రతి పేదవాడికి సన్న బియ్యం పంపిణీ చేయాలి

విభారె న్యూస్:- నవంబరు 10, నంద్యాల జిల్లా (ఆళ్లగడ్డ)

ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ లో రైతు బజార్లో పంపిణీ



చేస్తున్న సన్నబియ్యం కార్యక్రమాన్ని పరిశీలించిన : ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ మైలేరి సురేఖ గారు ఆళ్ళగడ్డ: దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి ఆశీస్సులతో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి సహకారంతో, ఆహార, పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, కూటమి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి చేతుల మీదుగా మార్కెట్ యార్డ్ లో రైతు బజార్ లో ప్రారంభించినటువంటి రైతుబజార్ లో ప్రతి పేదవాడికి సన్న బియ్యం ఎస్త్ర 50/ రూపాయలుకే 26 కేజీల ప్యాకెట్ (1300/) పంపిణీ కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ లో రైతు బజార్లో పంపిణీ చేస్తున్న దుకాణంలో బియ్యం నాణ్యతను పరిశీలించి రేషన్ కార్డు ఉన్న అర్హులైన ప్రతి పేదవాడికి 26 కేజీల సున్నబియ్యం బస్తాలను నిష్పక్షపాతంగా అందించవలసిందిగా సంబంధిత అధికారులను కోరడమైనది. కనుక ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ మైలేరి సురేఖ గారు తెలియజేశారు.

## నంద్యాల మున్సిపల్ పార్కులో మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఆధ్వర్యంలో శుభ్రత కార్యక్రమం



విభారె న్యూస్:-,నవంబరు 10, నంద్యాల జిల్లా. ఈ సందర్భంగా న్యాయవాది 44వ వార్డు కౌన్సిలర్ సుహైల్ రానా మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని మున్సిపల్ పార్క్ నందు మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్ సంస్థ సిబ్బంది పార్కులో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు,ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తాచెదారం తొలగిస్తూ పరిసరాలను శుభ్రం చేశారని వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ తనదైన బాధ్యతను నిర్వర్తిస్తూ సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్న మలబార్ సంస్థ ను వారి సభ్యులను అభినందిచడం జరిగిందన్నారు..!

## భక్తులకు కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



విభారె న్యూస్:- నవంబరు 10, నంద్యాల జిల్లా . నంద్యాల పట్టణంలోని ప్రధమనంది ఆలయంలో కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకుని అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారు.లి ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన చండీ హోమంలో పాల్గొని, భక్తులకు కార్తీక మాస శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో కార్తీక మాస పూజలు నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఎన్నికల తీరుపై విపక్షాల నిరసన

## -మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, వైసీపీ, ఎస్‌డీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన

విభారె న్యూస్:- నవంబర్ 10, నంద్యాల జిల్లా. స్థానిక సంస్థల ఎన్నికలు అప్రజాస్వామిక




పద్ధతుల్లో నిర్వహించారని ఆరోపిస్తూ సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, వైసీపీ, ఎస్‌డీపీఐతో పాటు ఇతర వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమాలను నవంబర్ 11న విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రధాన డిమాండ్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని వ్యతిరేకించాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. ఎన్నికల స్వతంత్ర వ్యవస్థను రక్షించాలి. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలి. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయ పార్టీలు, ప్రజలు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని నాయకులు కోరారు.

# విజయవాడలో పంచాయతీ ఎన్నికలకు సమాయత్వం చేసే సమావేశం.



విభారె న్యూస్:- నవంబరు 10, నంద్యాల జిల్లా. విజయవాడలోని ఐవీఎస్ ప్యాలెస్ లో జరుగుతున్న దానికి హాజరైన చల్లా దామోదర్ రెడ్డి నందికొట్కూరు అసెంబ్లీ బిఎల్ఎ1 ఇంచార్జ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ గారితో అలాగే సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జి గారితో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అలాగే జిల్లా అధ్యక్షులు శ్రీ అభిరుచి మధుగారు జిల్లా కో ఇంచార్జి కాశీ విశ్వనాథ్ కర్నూల్ లో కార్పొరేటర్ గా కూడా ఎన్నికయ్యారు అలాగే కర్నూల్ మాజీ జిల్లా అధ్యక్షులు జిఎస్ నాగరాజు గారు కూడా ఉన్నారు

# మద్యం, గంజాయి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలి జిల్లా ఎస్పీకి వినతి

అనంతపురం నవంబర్: 10 విభారె న్యూస్:- అనంతపురం నగరంలో మద్యపానం,



గంజాయి వినియోగం కారణంగా పలు దుర్ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ గారికి వినతి తెలియజేశారు. నగరంలోని సుమారు 1,800 టీ కేఫ్‌లు, 300కు పైగా హోటళ్లతో పాటు పాఠశాలలు, కళాశాలల సమీపంలో మరియు ప్రధాన కూడళ్లలో ఉన్న మద్యం దుకాణాల వద్ద నిరంతరం పనిచేసే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆయా ప్రాంతాలను పోలీసుల నిరంతర పర్యవేక్షణలో ఉంచడం ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. మద్యం, గంజాయి వంటి వ్యసనాలకు యువత బానిసలుగా మారకుండా, నిరుద్యోగ యువత భవిష్యత్తు అంధకారంలో పడకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPPTAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL-518001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR: AVULA VIJAYA BHASKARA REDDY. RNI No: APTEL/2019/77190